నమస్తే తెలంగాణ
సంగారెడ్డి

వాతావరణం
గరిష్ఠం 30.2°
కనిష్ఠం 14.4°

ఆదివారం 7, జనవరి 2018 ntnews.com ntsangareddy.com పేజీలు : 16

అభివృద్ధే లక్ష్యం..

- భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- భారతీనగర్‌కు వరాల జల్లు

8





గొల్లకుర్మల కోసమే..

గొర్రెల పంపిణీ

- రాష్ట్రంలో రూ. 2 లక్షల యూనిట్లు గాను లక్షా 73 వేల యూనిట్లు పూర్తి
- అవసరమైతే అదనపు గొర్రెల పంపిణీకి చర్యలు
- ఎలాంటి అక్రమాలు చోటులేదు..
- నలుగురు వైద్యుల సస్పెన్షన్, 15 మందికి షోకాజ్ నోటీసులు
- 115 మంది దళారులపై కేసులు నమోదు
- 'నమస్తే' ఇంటర్వ్యూలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మారెడ్డి

8



నవతరం ఆటల స్థలాన్నే మరిచిపోతున్నది... ఇంటిని విడిచి వెళ్లి ఆటల్లో మునిగిపోయిన చిన్నారులను కుటుంబసభ్యులు వెతికివెతికి తీసుకువచ్చే రోజులు వెనక్కెళ్తున్నాయి. బయటికి వెళ్లి ఆడుకొమ్మని అమ్మ చెప్పినా ఇంట్లో నుంచి కదలలేని పరిస్థితులు వచ్చాయి. పల్లె నుంచి మొదలుకుని పట్టణాల్లో ఉంటున్న ప్రతి ఒక్కరి దగ్గర ఆండ్రాయిడ్ ఫోన్‌లే దర్శనమిస్తున్నాయి. ఆండ్రాయిడ్ ఆటల్లో మునుగుతున్న చిన్నారులు ప్లే గ్రౌండ్ నుంచి ప్లే స్టోర్‌కే పరిమితమవుతున్నారు. ఇంట్లో అమ్మ, నాన్న, అన్నయ్య, అక్క... ఇలా ఎవరి ఫోన్ ఉన్నా అరచేతిలో గేమ్స్ ఆడుతూ కూర్చున్న కుర్చీకే పరిమితమవుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం వృద్ధి చెందిన క్రమంలో బడిపిల్లలు మైదానాన్ని మరిచిపోతున్నారు. టైమ్ దొరికితే చాలు మొబైల్ ఫోన్ చేతపడుతున్నారు. ఒక్కసారి గేమ్ మొదలుపెడితే పూర్తి చేసే వరకు వారికి వేరే ఆలోచన ఉండదు. ఈ ఆటలకు మైదానాలతో అవసరం లేదు. అరచేతిలో అన్ని ఆటలు ఆడుతున్నారు. ఇవన్నీ ప్రస్తుత తరానికి ముప్పు అని విశ్లేషకులు చెబుతున్నారు. ఆండ్రాయిడ్ ఫోన్‌తో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయంటున్నారు. అందుకే చిన్నారుల చేతికి సెల్ ఫోన్ ఇవ్వడంపై తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. ఆండ్రాయిడ్ ఆటలపై 'నమస్తే తెలంగాణ' సండే స్పెషల్.... - మునిపల్లి

ప్లే గ్రౌండ్ టు ప్లే స్టోర్..!

సండే స్పెషల్ SUNDAY SPECIAL



- మైదానం మరచిన నవతరం
- అరచేతిలో ఆటలు..
- హల్‌చల్ చేస్తున్న మొబైల్ గేమ్స్
- ఆండ్రాయిడ్ ఆటల్లో చిన్నారులు
- టైం పాస్‌కు మొదలు పెట్టి పూర్తి చేసే వరకు...
- ప్రమాదకరమని హెచ్చరిస్తున్న విశ్లేషకులు

9





నేడు 'నమస్తే' ముగ్గుల పోటీలు

- అమీన్‌పూర్ బీరంగూడ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో...
- జోగిపేటలో వాసవీ కల్యాణ మండపంలో...
- ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం
- విజేతలకు నగదు బహుమతులు

3

వందశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరించాలి

- అందోల్ ఎంపీడీవో శ్రీనివాసరావు
- కన్‌సాన్‌పల్లి, సంగుపేట గ్రామల్లో పర్యటించిన ఎస్‌బీఎం సభ్యులు

అందోల్, నమస్తే తెలంగాణ : సంపూర్ణ పారిశుద్ధ్యమే లక్ష్యంగా, గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్లను నిర్మించుకునే దిశగా ప్రతి ఒక్కరూ సహకరించాలని అందోల్ ఎంపీడీవో శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లిలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ బృందం సభ్యులతో కలిసి ఎంపీడీవో గ్రామంలో పర్యటించి వివిధ దశల్లో ఉన్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన ప్రసంగించారు. గ్రామంలో 160 మరుగుదొడ్లు మంజూరు కాగా, వీటిలో 130 వరకు పూర్తయ్యాయని, మిగతా 30 మరుగుదొడ్లను నిర్మించుకోవాల్సి ఉందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకున్న వారికి ప్రభుత్వం రూ.12 వేలను అందిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రజలు రోగాల భారిన పడకుండా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, ఏపీవో అర్చన, కార్యదర్శి వీరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల వాడకంపై ఎస్‌బీఎం సభ్యుల విచారణ

అందోల్ మండల పరిధిలోని సంగుపేటలో వందశాతం మరగుదొడ్ల నిర్మాణాలు పూర్తికావడంతో స్వచ్ఛభారత్ మిషన్ బృందం సభ్యులు కిరణ్, స్వామిలు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ మరుగుదొడ్లను నిర్మించుకున్న వారు, వాటిని వాడుతున్నారా? లేక నిరుపయోగంగా వదిలేశారా? అనే విషయాలు తెలుసుకున్నారు. అక్కడక్కడ కొన్ని చోట్ల మరుగుదొడ్లను వాడనట్లు తెలియడంతో, వారికి అవగాహనను కల్పించారు. మరుగుదొడ్లను నిర్మించుకున్న వారంతా తప్పనిసరిగా వాటిని వాడాలని ఆయన సూచించారు. బహిరంగ మల విసర్జన చేయడం వల్ల రోగాలు వ్యాప్తిం చెందే అవకాశం ఉంటుందన్నారు. గ్రామంలో వందశాతం మరుగుదొడ్లు పూర్తికావడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు.



అందోల్: గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలి

రాయికోడ్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ మిషన్ పథకంలో భాగంగా ప్రతి వ్యక్తి మరుగుదొడ్లను నిర్మించుకునేలా సిబ్బంది కృషి చేయాలని ఐకేపీ ఏపీఎం నర్సింహులు చెప్పారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లో స్త్రీశక్తి భవనంలో శనివారం ఏర్పాటు చేసిన సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 26 వరకు అన్ని గ్రామాలను బహిరంగా మలవిసర్జన లేని గ్రామాలుగా తీర్చి దిద్దాలన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని 132 స్వయం సహాయక సంఘాలకు రూ. 6 కోట్లు వడ్డీలేని రుణాలు, స్త్రీనిధి పథకంలో రూ.2 కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. రుణాలను సకాలంలో చెల్లిస్తే అదనంగా రుణాలను మంజురు చేస్తామన్నారు. సమావేశంలో సిబ్బంది గాయప్ప, రమేశ్, శివయ్య, నర్సింహులు , వసంత్, శ్రీదేవి పాల్గొన్నారు.



రాయికోడ్: సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం నర్సింహులు

ఎంప్లాయిస్ యూనియన్ ఏర్పాటు

హత్నూర: హత్నూర మండలంలోని ఎన్‌సీఎల్ పరిశ్రమ ఎంప్లాయిస్ యూనియన్ శనివారం నూతనంగా ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి భిక్షపతి, సహాయ కార్యదర్శి మల్లేశం, కోశాధికారి భాస్కర్‌గౌడ్‌తోపాటు సభ్యులను ఎన్నుకున్నారు.



సత్యనారాయణగౌడ్

డిప్యూటీ స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందోలు నాయకులు

అందోల్, నమస్తే తెలంగాణ : రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆమెను అందోలు మండల టీఆర్ఎస్ నాయకుడు పట్లూరి శివశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు ఆమెను కలిసి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. శనివారం మెదక్ పట్టణంలో నిర్వహించిన పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆమెతో ప్రత్యేకంగా కేక్‌ను కట్‌చేయించారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఆయనతో పాటు నాయకులు దుద్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డికి స్వీటు తినిపిస్తున్న శివశేఖర్

రేపు దుద్యాలలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

వట్‌పల్లి: రేపటి నుంచి దుద్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని సర్కార్‌కంచ తండాలో జిల్లా స్థాయి క్రికెట్‌టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని నిర్వహికులు శ్రీకాంత్ తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆదివారం నుంచి పోటీలు నిర్వహిస్తున్నామని ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొన్నాలన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనాలనుకునే వారు శనివారం సాయంత్రం లోపు ఎంట్రీ ఫీజు రూ. 500 చెల్లించి తమ జట్టు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.పోటీల్లో విజయం సాధించిన మొదటి జట్టుకు రూ. 5 వేలు నగదు, ట్రోఫీ, రెండో బహుమతి రూ. 2 వేలు నగదు, ట్రోఫీ అందజేస్తామన్నారు. అదే విధంగా మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ బహుమతి సైతం అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9912123580, 9542225610, 9010720436 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

రాయికోడ్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి వాలీబాల్ టౌర్నమెంట్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు రాజప్ప, బసలింగప్పలు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన రాయికోడ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండల పరిధిలోని పిప్పడ్‌పల్లిలో ఈ నెల 14,15వ తేదీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి వాలీబాల్ టౌర్నమెంట్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆసక్తి గల వారు నేటి నుంచి 12 వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.15 వేలు, రెండో బహుమతి రూ.8 వేలు, మూడో బహుమతి రూ.3,051 అందజేస్తామని వివరించారు. మిగతా వివరాలకోసం 9490522569,7995241554 నంబర్లను సంప్రదించాలన్నారు.

టోర్నమెంట్‌లో బుసారెడ్డిపల్లి జట్టు గెలుపు

మునిపల్లి: మండల పరిధిలోని పోల్కంపల్లిలో వారం రోజుల నుంచి కొనసాగుతున్న క్రికెట్ టోర్నిమెంట్‌లో బుసారెడ్డిపల్లి మైథీలీ జట్టు వరుసగా మూడో విజయం సాధించింది. శనివారం మండలంలోని పెద్దగోపులారం-బుసారెడ్డిపల్లి జట్లు పాల్గొన్నాయి. పెద్దగోపులారం జట్టుపై బుసారెడ్డిపల్లి జట్టు 12 పరుగుల తేడాతో విజయం సాధించింది. బుసారెడ్డిపల్లి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన మహేశ్ 4 వికెట్లు సాధించడంతో మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ దక్కించుకున్నారు.

ఆరుతడి పంటలతో అధిక లాభాలు

వట్‌పల్లి: తక్కువ పెట్టు బడులతో అధిక లాభాలు వచ్చే ఆరుతడి పంటలపై రైతులు దృష్టి సారిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయంటున్నారు.ప్రసుత్తం ఎక్కడ చూసిన రైతులు యాసంగి వరినాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు.చెరువుల కింద వరిసాగుచేసే రైతులతో పోల్చితే బోరుబావులకింద వరి పంటసాగుచేసే రైతులకు ఇబ్బందులు తప్పవంటున్నారు అధికారులు.వరి పంటకు బదులు పంట మార్పిడి విధానంతో ఏదైన మెట్ట,ఆరుతడి పంటలు సాగుచేయడం ద్వారా నీటివనరులు ఆదాచేయడంతో పాటు అధిక లాభాలు ఆర్జించవచ్చని పేర్కొంటున్నారు. యాసంగి సీజన్‌లో వరికి బదులు వేరే పంటలను సాగుచేయడం ఉత్తమ మార్గం అంటున్నారు. తక్కువ నీటి అవసరముండే కూరగాయలు, ఆకుకూరలు ఇతర సాంప్రదాయ పంటలు సాగుచేస్తే మంచి లాభాలు వచ్చి వ్యవసాయం లాభసాటిగా మారుతుందంటున్నారు అధికారులు.మంచి మేలురకం విత్తనాలు ఎంపిక చేసుకుని వ్యవసాయ అధికారుల సూచనలు,సలహాలు పాటిస్తు పంటలను సాగు చేసే మేలైన ఫలితాలు వస్తాయంటున్నారు.

తక్కువ ఖర్చుతో ఆరుతడి పంటలు

వరిసాగుతో పోల్చితే ఆరుతడి పంటల సాగుకు అయ్యే ఖర్చు చాల తక్కువ. అంతే కాకుండా నీటి అవసరాలు సైతం పెద్దగా ఉండవు. ఒక ఎకరాకు అవసరమైన నీటితో 3-4 ఎకరాలు ఆరుతడి ,మెట్ట పంటలను సాగుచేయవచ్చు. అంతే కాకుండా వానకాలం,యాసంగిలో వరి పంటను సాగుచేయడం వల్ల పంటకు నష్టం చేకూర్చే చీడ పీడలు సైతం బలపడే అవకాశాలుంటాయి. తరుచూ పంట మార్పిడివలన పంటలకు ఆశించే చీడపురుగులు,తెగుళ్ల బాధ కూడ తప్పుతుంది. ఆరుతడి పంటలను సాగు చేయడం వల్ల నిత్యావసరాలైన నూనెగింజలు, పప్పుధాన్యాలు కొరత తగ్గడమే కాకుండా సాగు చేసే భూములు శక్తిని కోల్పోకుండా ఉండి వాటికి అదనపు భలం సమకూరి భూములు సారవంతంగా తయారవుతాయి. వరిపంటతో పోల్చితే ఇతర పంటలకు రైతుకు కష్టం కూడ తక్కువే. సంప్రదాయ పంటలను విస్మరించి రైతులు వాణిజ్యపంటలవైపూ మొగ్గు చూపడంతో పప్పుధాన్యాల ధరలు ఆకాశానంటుతున్నాయి. రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించి పంట మార్పిడి విధానానికి అలవాటుపడి పంటలు సాగుచేస్తే పప్పు ధాన్యాల కొరతతీరడంతో పాటు పంటలకు అధిక పెట్టుబడులు పెట్టే బాధ తప్పుతుంది.

వేసుకోదగ్గ పంటలు

పప్పుదినుసులు: కంది,మినుము,పెసర.

ధాన్యం పంటలు: జొన్న,మొక్క జోన్న.

నూనెగింజలు: వేరుశనగ, పొద్దుతిరుగుడు, ఆవాలు.

పొద్దుతిరుగుడును నవంబర్-డిసెంబర్ నెలల్లో విత్తుకోవాలి.

రకాలు:

హైబ్రిడ్‌లు ఏపీఎస్‌హెచ్-66,డీఆర్‌ఎస్‌హెచ్-1కేబీఎస్‌హెచ్-1,ఎస్‌డీఎస్‌హెచ్-1తో పాటు నీల హైబ్రిడ్ విత్తనాలు ఎంచుకుని ఎకరాకు రెండు కిలోలు చొప్పున విత్తుకోవాలి.

మొక్కజొన్న:

విత్తేసమయం నవంబర్-డిసెంబర్.

రకాలు

ఏకసంకర రకాలు:డీహెచ్‌ఎం - 111,113,115,117,119,121తో పాటు వివిధ కంపెనీల హైబ్రిడ్ రకాలు ఎంచుకుని ఎకరాకు 8కిలోలు విత్తుకోవాలి.

కూరగాయలు,ఆకుకూరలు

వీటితో పాటు మిరప, కొత్తిమీర, మెంతికూర ,టమాట, వంకాయ, ఆకుకూరల సాగుకు సైతం నీటి అవసరాలు తక్కువగా ఉంటాయి. నీటి వాడకం తక్కువగా ఉండడంతో పాటు పెట్టుబడులుకూడ తక్కువగా ఉండిపంటలు సైతం త్వరగా చేతికొస్తాయి.అదే విదంగా శనగ, కంది, పెసర, మినుము, జొన్న తదితర పంటలకు సైతం నీటి అవసరాలు తక్కువగాఉంటాయి.అధికారుల సూచనలు-సలహాలు పాటిస్తు పంటలను సాగు చేసినట్లయితే నీటి అవసరాలు లేకుండా తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చు.



ఆకుకూర పంటలో కలుపు తీస్తున్న కూలీలు (ఫైల్)

ఆరుతడి పంటలే మేలు



వర్షాకాలంలో వర్షాలు సంవృద్ధిగా కురిసినా ప్రస్తుతం భూగర్భజలాలు పూర్తిగా అడుగంటుతున్నాయి. దీంతో బోరు బావుల్లో సైతం ముందు ముందు నీళ్లు అడుగంటిపోయే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితిలో రైతులు వరిపంటను సాగు చేస్తే గడ్డు పరిస్థితులు ఎదరవుతాయి.పంటలు చేతికొచ్చేదశలో బోర్లలో నీళ్లు రాకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారు.అందుకే రైతులు యాసంగిలో వరిపంటకు దూరంగా ఉండటం మంచిది. ఇలా చేస్తే పంటమార్పిడి చేసినట్లు ఉంటుంది, పొలానికి అదనపు బలం చేకూరుతుంది. ఇదే విషయంపై రైతులందరికీ తగిన అవగాహన కల్పిస్తున్నాం. ఆరు తడి పంటలతో పెట్టుబడులు తగ్గి వ్యవసాయం మంచి లాభసాటిగా మారుతుంది.

– మహేశ్‌చౌహాన్,
మండల వ్యవసాయ అధికారి

సంక్షోభంలో బ్యాంకులు

- ఖాతాదారులు సకాలంలో రుణాలు చెల్లించాలి
- ప్రధాని బీమా యోజనలో చేరాలి


వేడుకల్లో మాట్లాడుతున్న లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీకాంతరావు

సంగారెడ్డి టౌన్ : దేశంలో బ్యాంకులు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీకాంతరావు అన్నారు. శనివారం యూకో బ్యాంకు 75వ ఆవిర్భావ వేడుకలను యూకో బ్యాంకులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులు సంక్షోభంలో ఉన్న కూడా రైతులకు, స్వయం ఉపాధి కోసం మహిళా సంఘాలకు రుణాలను ఇచ్చాయని కొనియాడారు. ఈ సంవత్సరం జిల్లాలో బ్యాంకుల ద్వారా రూ. 3722కోట్ల రుణాలు ఇవ్వాలనే రుణ ప్రణాళికను రూపొందించుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే బ్యాంకులన్నీ 50శాతం రుణాలను ఇచ్చాయని అభినందించారు. అంతే కాకుండా ప్రస్తుతం బ్యాంకులు సోషల్ సెక్యూరిటీ స్కీంలను ప్రవేశపెట్టాయని ప్రతి ఇక్కరూ ప్రధాన మంత్రి బీమా యోజనలో చేరాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి బీమా యోజనలో చేరేందుకు రూ. 12లు చెల్లిస్తే రూ. 2లక్షల ప్రమాదబీమా వర్తిస్తుందన్నారు. దీనిలో చేరేందుకు బ్యాంకు ఖాతా ఉండి తమ ఆధార్ కార్డుతో రూ. 12లు చెల్లించాలని సూచించారు. అతి తక్కువ ప్రీమియం ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుందన్నారు. ప్రస్తుతం బ్యాంకులు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని, ఖాతాదారులు తాము తీసుకున్న అప్పులను సక్రమంగా చెల్లించాలని కోరారు. మొండి బకాయిలు లేకుండా ఖాతాదారులు చేసుకోవాలని అప్పుడే బ్యాంకులు కొత్త రుణాలు ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పతాయన్నారు. అదే కాకుండా డబ్బులు ఉంటే ఇండ్లలో కాకుండా బ్యాంకుల్లో దాచుకోవాలని సూచించారు. అంతకు ముందు యూకో బ్యాంకు మేనేజర్ ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ యూకో బ్యాంకు ఏర్పడి 75సంవత్సరాలు అయ్యిందన్నారు. బ్యాంకును జి.డి. బిర్లా ఏర్పాటు చేశారని దేశంలో ఎస్‌బీఐ తర్వాత రెండో స్థానంలో యూకో బ్యాంకు ఉందని తెలిపారు.

దేశంలో ఇప్పటి వరకు 3200బ్యాంకు శాఖలతో 19వేల ఖాతాదారులు ఉన్నారన్నారు. యూకో బ్యాంకు ద్వారా 5 గ్రామాలను దత్తత తీసుకున్నామని, అదే విధంగా 150మహిళా సంఘాలకు రుణాలను ఇచ్చామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని ముద్ర యోజ న రుణాలు 24మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఖాతాదారు డాక్టర్ రాజకుమారి, అసిస్టెంట్ మేనేజర్ అనురాధ, బ్యాంకు సిబ్బంది అని ల్ కుమార్, శ్రీనివాస్, సాయిరాం, గణేష్, బ్యాంకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలందరికీ అందేలా చూడాలి

రెవెన్యూ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణలో కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్

సంగారెడ్డి చౌరస్తా : ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలందరికీ అందేవిధంగా కృషి చేయాలని కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్ రెవెన్యూ అధికారులకు సూచించారు. శనివారం సాయంత్రం తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వై. శివప్రసాద్, కార్యదర్శి రాములు, నాయకులు గోపాల్, షఫీ, వరప్రసాద్, దశరథ్, గుండేరావు, బాలరాజు, సయ్యద్ ఉమర్ పాషా, కిషోర్, కిష్టయ్య విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్

'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో నేడు ముగ్గుల పోటీలు

అందోల్, (నమస్తే తెలంగాణ) : సంక్రాంతి పండుగ సందర్భంగా 'నమస్తే తెలంగాణ' దినపత్రిక ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. జోగిపేటలోని శ్రీవాసవి కల్యాణ మండపంలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయనున్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొనదలిచిన మహిళలు ఉదయం 9గంటల వరకు కల్యాణ మండపం వద్దకు చేరుకుని, పేర్లు నమోదు చేసుకోని వారు మండపంలోనే చేసుకోవచ్చునని నిర్వాహకులు తెలిపారు. పోటీలలో పాల్గొనే వారు ఎవరి రంగులను వారే తెచ్చుకోవాలని, చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలని, ఒకరిని సహాయకురాలిగా తీసుకురావొచ్చునని వారు తెలిపారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలుగా మొదటి బహుమతిగా రూ. 5వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 3వేలు, తృతీయ బహుమతిగా రూ. 2వేల నగదును ఇవ్వడం జరుగుతుందని, అంతేకాకుండా మరో 10మందిని ఎంపిక చేసి, కన్సోలేషన్ బహుమతులను ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. విజేతల ఎంపికలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయమన్నారు. ప్రథమ బహుమతిని సాధించిన వారిని రాష్ట్ర స్థాయి బహుమతులకు ఎంపిక చేస్తారన్నారు. ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే డాక్టర్ పి. బాబూమోహన్, జోగిపేట మున్సిఫ్ కోర్టు జడ్జి స్వాతిరెడ్డిలతో పాటు స్వచ్ఛంద సంస్థల నాయకులు హాజరుకానున్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు వారి చేతుల మీదుగానే బహుమతులను ప్రదానం ఉంటుందని వారు తెలిపారు.

నేడు బీరంగూడ దేవస్థానంలో ఏర్పాట్లు

అమీన్‌పూర్ : నమస్తే తెలంగాణ దినపత్రిక ఆధ్వర్యంలో భ్రమరాంభ మల్లికార్జునస్వామి దేవస్థానం సహకారంతో బీరంగూడలో ముగ్గుల పోటీ జరుగుతున్నది. అమీన్‌పూర్ మండలం బీరంగూడ భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలో ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నారు. ఉదయం 9గంటలనుంచి జరుగుతున్న ఈ పోటీలో ప్రథమస్థానం పొందిన వారికి రూ. 5వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 3వేలు, తృతీయస్థానం పొందినవారికి రూ. 2వేల నగదును బహుమతిగా అందజేస్తారు. వీటి తో పాటు 10 కన్సోలేషన్ బహుమతులు కూడా ప్రోత్సాహకంగా అందజేస్తారు. విజేతల రంగవల్లులను నమస్తే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలకు సైతం పంపిస్తారు. ప్రతిభను నిరూపించుకునేందుకు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో కేవలం మహిళలు మాత్రమే పాల్గొనాలి. ఈ పోటీల్లో వేసిన చుక్కల ముగ్గులను న్యాయనిర్ణేతల బృందం ఎంపిక చేస్తుంది. విజేతకు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిలు బహుమతులు అందజేస్తారు.

కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్

సంగారెడ్డి మున్సిపాలిటీ : జి.వెంకటస్వామి మెమోరియల్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతున్నది. శనివారం రెండో రోజులో భాగంగా మెదక్, వికారాబాద్ జట్లకు క్రికెట్ పోటీలు జరిగాయి. వికారాబాద్ జట్టు బ్యాటింగ్ చేయగా మెదక్ జట్టు బౌలింగ్ చేసింది. వికారాబాద్ జట్టు నిర్ణీత 20ఓవర్లలో 135పరుగులు తీసి 5వికెట్లు కోల్పోయింది. అనంతరం మెదక్ జట్టు 17ఓవర్లలో 97పరుగులు తీసి ఆల్‌అవుట్ అయింది. దీంతో వికారాబాద్ జట్టు 38 పరుగుల తేడాతో విజయం సాధించింది. గెలుపొందిన వికారాబాద్ జట్టుకు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు అందజేశారు. ఈ నెల 7వ తేదీన సంగారెడ్డి, వికారాబాద్ జట్ల మధ్య క్రికెట్ పోటీలు జరుగనున్నట్లు క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనాథ్, రాజేందర్‌రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు ఖలీల్, తోహెర్, చంద్రమౌళి, ఎంపైర్స్ ప్రజన్నరాజ్, సత్యనారాయణలు పాల్గొన్నారు.


విజయం సాధించిన జట్టుకు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు అంజేస్తున్న క్రికెట్ అసోసియేషన్ సభ్యులు

సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి


విజేతకు బహుమతిని అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేటర్లు

రామచంద్రాపురం : మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని తెల్లాపూర్ గ్రామంలో, అంబేద్కర్‌నగర్ కాలనీలో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లేపల్లి సోమిరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్లాపూర్ గ్రామంలో ముగ్గుల పోటీలతో పల్లె వాతావరణం కన్పిస్తుందన్నారు. గతంలో ప్రతిఇంటి ముందు వాకిలి ఉండడంతో మహిళలు పెండతో వాకిలి ముందు కల్లాపి చల్లి ముగ్గులు వేసేవారని కాని ప్రస్తుతం ఆ పరిస్థితి ఇప్పుడు లేదని తెలిపారు. ఆవు పెండను సూపర్ మార్కెట్‌లో కొనుక్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. మహిళలు ముగ్గులను మర్చిపోకుండా ఇలాంటి ముగ్గుల పోటీలు మన నాగరికతను కాపాడుకోవడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. మహిళల చేతికళ ముగ్గుల రూపంలో బయటపడుతుందన్నారు. ముత్యాల ముగ్గుల పోటీలతో మనకు ముందుగానే సంక్రాంతి పండుగా వచ్చినట్లు అనిపిస్తుందని పేర్కొన్నారు. మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలైన మహిళలకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాదగిరియాదవ్, జడ్పీటీసీ రాములుగౌడ్, కార్పొరేటర్లు అంజయ్యయాదవ్, సింధూఆదర్శ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుష్పానగేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే శారీరక ధృఢత్వం పెంపొందుతుంది..

రామచంద్రాపురం : క్రీడలతోనే శారీరక ధృఢత్వం పెంపొందుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం భెల్‌లోని హాకీ గ్రౌండ్‌లో గ్రీన్ సిటీ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి స్పాన్సర్‌గా వ్యవహరించారు. ఈ పోటీల్లో మొత్తం 26జట్లు పాల్గొన్నాయి. రెండు రోజుల పాటు ఈ పోటీలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పోటీలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ క్రీడలను పోత్సహించుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడల విషయంలో తనవంతు పూర్తిసహకారాన్ని క్రీడాకారులకు అందిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాదగిరియాదవ్, జడ్పీటీసీ రాములుగౌడ్, కార్పొరేటర్ అంజయ్యయాదవ్, భాస్కర్‌యాదవ్, బూన్ పాల్గొన్నారు.


ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

What are the merits of road transport?



K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL Sr. COMMERCE

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions To Donations To Legacies To Entrance Fee To Life membership fee To Sports income To Sundries To Sale of old newspapers	15000 50000 10000 5000 3000 17000 5000 500	By Land By Building By Furniture By Sports material By Sports expenditure By General expenses and maintenance By Balance c/d	10000 40000 10000 5000 6000 4000 28000
	105000		105000

Additional information:

1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses	1000	By Subscriptions	20000
	6000	(15000+5000)	25000
To Sports expenditure	4000	By Donations 50%	5000
To Ground expenses and maintenance	500	To Legacies 50%	1500
			2500
To Sports material depreciation	63500	To Life membership fee50%	17000
5000X10/100		To Entrance fee 50%	5000
To Surplus		By Sports income	500
		By Sundries	
	76500	By Sale of old newspapers	76500

5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **What are the merits and demerits of road transport?** This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions To Entertainment receipts To Sale of old furniture (Book value : 200) To Donations	4000 2080 120 3000	By Salaries By Entertainment expenses By General expenses By Investments By Printing By Furniture By Balance c/d	3000 1600 600 2000 1400 600 600
	9800		9800

Additional information:

1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500)	3500	By Subscriptions (4000+1000)	5000
To Entertainment expenses	1600		2080
		By Entertainment receipts	160
To General expenses	600	By Deficit	
To printing	1400		
To DEP on furniture (600X10/100)	60		
To loss of old furniture sold(200-120)	80		
	7240		7240

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్ఎన్ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్ఎన్ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్ ?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రామ్‌పాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానలో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్ట లక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధు కోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి ?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అడ్రయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెటీవో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు ?
1) జాన్ ఎఫ్ కెన్నడి ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్(జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్రప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

సంపూర్ణ ఆరోగ్య పట్టణంగా తీర్చిదిద్దాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట : సదాశివపేటను సంపూర్ణ ఆరోగ్య పట్టణంగా తీర్చి దిద్దాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 19వ వార్డులో ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ.12లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం ఆ వార్డు కౌన్సిలర్ చీల స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సదాశిపేటలో స్వచ్ఛభారత్‌లో భాగంగా స్వచ్ సర్వేక్షణ్ కార్యక్రమంలో చెత్తను రోడ్లపై, మురికి కాల్వల్లో వేయకుండా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఇప్పటికే ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్తను వాహనాలలో వేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అభివృద్ధి విషయానికొస్తే పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రూ.130 కోట్లతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. మంత్రి కేటీఆర్ సంగారెడ్డికి వచ్చినప్పుడు పట్టణ అభివృద్ధికి నిధులు కావాలని మంత్రి హరీశ్‌రావు సమక్షంలో అడిగిన వెంటనే రూ.10కోట్లు ప్రకటించారని తెలిపారు. అందులో రూ.5 కోట్లు మంజూరయ్యాని ఆ నిధులతో మురికి కాల్వల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. మరో రూ.5 కోట్లు త్వరలో రానున్నాయని వాటితో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకోవచ్చన్నారు. సీఎం కేసీఆర్ మహిళల ఇబ్బందులు తెలుసుకుని మిషన్ భగీరథ పథకంతో నల్లా ద్వారా నీళ్లు పట్టుకునేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు. ప్రభుత్వ దవాఖానలో నైపుణ్యమైన వైద్యులను నియమించి సుఖాంతమైన కాన్పులు చేయడం జరుగుతుందన్నారు. కాన్పు అయిన వెంటనే కేసీఆర్ కిట్లు ఇచ్చి తల్లీబిడ్డలకు కావాల్సిన వస్తువులు ఎంతో ఉపయోగపడుతున్నాయని వివరించారు. పేద కుటుంబాలలో పెళ్లీడుకొచ్చిన ఆడ పిల్లలకు కల్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలతో రూ.71వేల 500లు అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. సదాశివపేటను సుందరీకరణగా తీర్చి దిద్దేందుకు ఊబ చెర్వును మినీట్యాంకు బాండ్, కందకంలో రోడ్డు నిర్మాణం, మినీ స్టేడియం, పార్కు నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. చేతి వృత్తులు, కుల వృత్తులను ప్రోత్సహిస్తూ సబ్సిడీ రుణాలు ఇచ్చి పూర్వవైభవం తెచ్చేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. బీసీ కులాలకు 80శాతం సబ్సిడీపై సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వలసలకు అడ్డుకట్ట వేయడం జరిగిందన్నారు. ఎం బీసీలకు 100శాతం సబ్సిడీని బ్యాంకుల ప్రమేయం లేకుండానే ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. సంక్షేమ పథకాలలో దేశంలోనే మన రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు. రైతులకు 24 గంటలు కరెంట్ అందించి వ్యవసాయ రంగం ముందుకు తీసుకెల్లేందకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. వ్యవసాయ పెట్టుబడులకు రెండు పంటలకు సంవత్సరానికి రూ.8వేలు పెట్టుబడులు ఇచ్చి రైతులు అప్పుల పాలు కాకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. అన్నికులాలకు సామూహిక భవనాలు ఇప్పటి వరకు నియోజకవర్గంలో నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ విశ్వనాథం, కమిషనర్ ఇస్హాక్‌అబ్‌ఖాన్, కౌన్సిలర్లు అనురాధ, శివలక్ష్మి, జయమ్మ, మాజీ కౌన్సిలర్ చీల మల్లన్న, ఎర్రోళ్ల చిన్న, బరాడి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఈపీ అమలుపై పరిశీలన



విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు గోవర్ధన్

సంగారెడ్డి రూరల్ : లర్నింగ్ ఎన్‌ఆన్స్ ప్రోగ్రాం (ఎల్‌ఈపీ), త్రిఆర్స్ (రీడింగ్, రైటింగ్, రీజనింగ్) అమలుపై రాష్ట్ర సభ్యులు పరిశీలించారు. శుక్రవారం కంది మండలంలోని కేజీబీవీ పాఠశాలలో రాష్ట్ర ఎల్‌ఈపీ మానిటరింగ్ అధికారులు గోవర్ధన్, కమల్‌సింగ్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా ఎల్‌ఈపీ లోని 15 అంశాల అమలు తీరుపై పాఠశాల సిబ్బందిని అడిగి ఆరా తీశారు. ఇందులో భాగంగా పాఠశాలలో ఎల్‌ఈపీ రికార్డులు, సీసీ రికార్డులు, విద్యార్థుల ప్రాజెక్టు వర్క్, క్లాస్‌వర్క్‌లు ఇతరత్రా అంశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు విద్యారంగంలో ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను ముందుస్థాయిలో ఉంచేవిధంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీ అశోక్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కవితతో పాటు సిబ్బంది అలియాసుల్తానా, మంజూలవాణి, యాస్మిన్ ఫాతిమా, రఫియాసుల్తానా, జైబున్నీసాబేగం, మన్నె మంజూల, సీత, సపూరకన్నం, అఫ్రీన్‌ఉన్నీసా తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం

సంగారెడ్డి మున్సిపాలిటీ : జిల్లాలోని సమష్టి ఇంటర్నేషనల్ స్కూల్ కొల్లూరులో 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు 63వ నేషనల్ కరాటే టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. జాతీయ కరాటే పోటీల ప్రారంభం 10న ఉదయం 10 గంటలకు జరుగుతాయన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాలందరికీ 10వ తేదీన ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించారని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు సకాలంలో హాజరుకావాలని కోరారు. జిల్లాని వివిధ క్రీడాసంఘాలు, క్రీడాకారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విధులకు హాజరుకాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి



డీఈవో విజయకుమారికి వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

సంగారెడ్డి టౌన్ : జిల్లాలోని వివిధ మండలాల్లో విధులకు సక్రమంగా హాజరుకాకుండా డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నగర కార్యదర్శి అశోక్ కోరారు. శనివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో డీఈవో విజయకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ విధులకు సక్రమంగా ఉపాధ్యాయులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంఘమేశ్వర్, శ్రీకాంత్, విజయ్, ప్రియాంక, సింధూ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కొండాపూర్ : పల్లెల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శనివారం మండల కేంద్రమైన కొండాపూర్ పోలీసు స్టేషన్‌లో సీఐ రవి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో రాత్రి వేళల్లో దొంగలు వస్తున్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండి సమాచారం అందించాలని సూచించారు. ఇటీవలే మండల పరిధిలోని గోపులారం గ్రామంలో 18 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించి నింధితులను పట్టుకుంటామని తెలపడంతో గుర్తు తెలియని వ్యక్తులు బంగారాన్ని అక్కడే వదిలేసి వెళ్లారని గుర్తు చేశారు. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ప్రత్యేకంగా ప్రజలు రాత్రి వేళల్లో జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించి శాంతిభద్రతలను కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్రెండ్లీ పోలీసింగ్ మండలంలో ఎంతో చక్కగా నిర్వర్థిస్తున్నామని వివరించారు. సమావేశంలో ఎస్ఐ బాలస్వామి, పోలీసులు పాల్గొన్నారు.

రావెప్ విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యవేక్షణ

కొండాపూర్ : మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో రావెప్ విద్యార్థులు సందడి చేశారు. శనివారం గ్రామంలో రంగురంగులతో గ్రామనక్ష పార్టిస్పేటరీ రూరల్ అప్రైజల్ రిసోర్స్ మ్యాపింగ్ టెక్నిక్ (పీఆర్‌ఏ) ముగ్గును భారీస్థాయిలో వేశారు. దీనియొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఆ గ్రామంలో ఉన్న బ్యాంకు, చెరువు, స్కూల్, ఇతర వనరులను ఆ ముగ్గుద్వారా తెలియజేయడం జరిగింది. ఈ పీఆర్ఏ ముగ్గు ద్వారా గ్రామంలో లోపాలను గుర్తించి ఇతర అభివృద్ధి వనరులు ఎలా సమకూర్చాలనే విషయం అవగతమవుతుందని విద్యార్థులు సూచించారు. అనంతరం రావెప్ విద్యార్థులు గ్రామంలోని రైతులతో కలిసి వ్యవసాయంలో వచ్చే లాభనష్టాలపై చర్చించారు. ప్రధానంగా లాభసాటి పంట ఎలా పొందాలనే విషయంపై స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఏయే కారణాలతో పంటలు చేతికందక నష్టాలు వాటిల్లుతాయనే అంశాలపై కూడా వారిని అడిగి తెలుసుకున్నారు. అయితే క్షేత్రస్థాయి శిక్షణలో భాగంగా విద్యార్థులు పంటలపై నేర్చుకున్న అనుభవాలను రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా ఉద్యానవన పంటల్లో ఎలాంటి మెలుకువలు పాటిస్తే లాభసాటిగా ఉంటుందనే అంశంపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా నేరుగా రైతుల పంట పొలాలకు వెళ్లి పంటల యొక్క స్థితిగతులను పరిశీలించారు. గ్రామంలో రావెప్ విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి గ్రామంలో సందర్శించడంతో ఒక్కసారిగా అక్కడ సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొన్నది. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, విద్యార్థులు సౌమ్య, సరిత, శాంతిస్వరూప, దీపిక, లక్ష్మీతిరుపతమ్మ, రైతులు కృష్ణ, మల్లేశం, అనీల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామనక్ష పీఆర్‌ఏ ముగ్గును వేసిన రావెప్ విద్యార్థులు, తిలకిస్తున్న సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి

బీసీ హాస్టల్‌లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



బీసీ బాలికల హాస్టల్‌ను సందర్శిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట : పట్టణంలోని బీసీ బాలికల హాస్టల్‌ను శనివారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్‌లో అన్ని వసతులు సరిగ్గా ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అద్దె భవనం కావున మరుగుదొడ్ల సమస్య ఉందని తెలిపారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారని వారికి ప్రభుత్వం అందించే పౌష్టికాహారం అందిస్తున్నారా అని ఆరా తీశారు.

అన్ని సమయానికి అందిస్తున్నట్లు వార్డెన్ తెలిపారు. త్వరలోనే అన్ని నూతన వసతులతో నిర్మించిన కొత్త భవనంలోకి మార్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనీల్‌కుమార్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడీల సుధీర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ చీల మల్లన్న, టీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల చిన్న, నాయకులు మల్లుయాదవ్ తదితరులు ఉన్నారు.

నేటి పిల్లలే రేపటి జాతి నిర్మాణ గీతికలు

సదాశివపేట : నేటి పిల్లలే రేపటి జాతి నిర్మాణ గీతికలని యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఫారామెడికల్ ఒకేషనల్ కళాశాలలో స్వామి వివేకానంద జీవిత చరిత్ర సందేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ మనదేశ సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరానికి అందించడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో కళశాల ప్రిన్సిపాల్ సుధీర్‌గౌడ్, వైస్ ప్రన్సిపాల్ నవీణ్‌కుమార్ ప్యాట, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగులోనే మాట్లాడాలి

సంగారెడ్డి చౌరస్తా : తెలుగులోనే మాట్లాడడం, రాయడం వంటి ఉత్తర ప్రత్యుత్తరాలన్ని తెలుగుభాషలో కొనసాగించినప్పుడే భాషాభివృద్ధి జరుగుతుందని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల ఉప ప్రధానాచార్యులు మోహన్‌రావు పేర్కొన్నారు. శనివారం కళాశాల పీజీ తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరభాషపై ఆధారపడకుండా తెలుగు భాషలో మాట్లాడాలని కోరారు.

తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, విశ్రాంత అధ్యాపకుడు నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ తెలుగుభాష ప్రపంచంలోనే ఏడో స్థానంలో ఉన్నదని తెలిపారు. తెలుగు అనేది భాష అని, ఆంధ్రా అనే పదం సంస్కృత పదం అని వివరించారు. రెండు రాష్ట్రాల ప్రజలు అచ్చతెలుగువారన్నారు. తెలుగుభాషకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కరుణాకర్, డాక్టర్ శంకర్‌కుమార్, డాక్టర్ రమేశ్‌బాబు, డాక్టర్ రత్నప్రభ, డాక్టర్ మంజుశ్రీ, డాక్టర్ జ్యోత్స్న, అనసూర్య, కిషన్, రవి, విద్యాసాగర్, దేవవాణి, నరేశ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు

సంగారెడ్డి చౌరస్తా : సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక సంగారెడ్డి చౌరస్తాలోని బచ్‌పన్ స్కూల్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. రంగురంగుల రంగవల్లులతో సంక్రాంతి పండుగను తలపించింది. చిన్నారుల మాతృమూర్తులకు ఈ ముగ్గుల పోటీలను నిర్వహించారు. చుక్కల ముగ్గులతో వేసిన వివిధ ఆకృతులు చూపరులను మంత్రమగ్దులను చేశాయి. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారుల మాతృమూర్తులు పాల్గొన్నారు.

బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

సంగారెడ్డి టౌన్ : జనాభాలో అధికశాతం ఉన్న బీసీలకు 50శాతం చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని బీసీ ఐక్యసంఘర్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ప్రశాంత్‌కుమార్ కోరారు. శనివారం పట్టణంలో ని జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగరంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎం.విఠల్, కార్యదర్శిగా మహ్మద్ నజీర్ అహ్మద్‌లను ఎన్నుకున్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు వీరన్న, నాయకులు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్


ntnews.com ntsangareddy.com

ఖేడ్‌లో డిప్యూటీ స్పీకర్ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: నారాయణఖేడ్‌లోని టీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం.ఏ.బాసిత్‌ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి అంచెలంచెలుగా డిప్యూటీ స్పీకర్ స్థాయికి ఎదిగిన పద్మాదేవేందర్‌రెడ్డి భవిష్యత్‌లో మరింత ఉన్నతస్థాయికి ఎదుగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్‌నాయక్, సంగమేశ్వర్, గురునాథ్, సాయిలున్నారు.

ముకుంద్‌నాయక్‌తండాలో విద్యార్థుల శ్రమదానం


వంతెన వద్ద శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

కంగ్టి: గ్రామపంచాయతీ పరిధిలోని ముకుంద్‌నాయక్ తండాలో కంగ్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు శనివారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామపొలిమేరల్లో ఉన్న వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో విద్యార్థులు రాళ్లతో గుంతలను పూడ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రొగాం అధికారిణి గీతారాణి మాట్లాడుతూ తండా శివారులో ఉన్న వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో విద్యార్థులచే పూడ్చడం జరిగిందని వెల్లడించారు. ప్రమాదకరంగా మారిన వంతెనను రాళ్లతో పూడ్చడంతో తండావాసులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుతో పంటలు పండించాలి

- పంటకు పరిమిత మోతాదులో పోషకాలు అందించాలి
- అధికంగా రసాయనిక ఎరువులు వాడితే భూమి నాశనం
- పంట మార్పిడి తప్పని సరి చేయాలి
- మేలైన విత్తనాలు ఎంచుకోవాలి
- భూసార పరీక్షలు చేయించాలి
- భూసార పరీక్ష కేంద్రం సంగారెడ్డి ఏడీఏ కరుణకర్ రెడ్డి

కల్హేర్: పంటకు పరిమిత మోతాదులో పోషకాలు అందించాలని అత్యధికంగా రసాయనిక ఎరువులు వాడడంతో భూసారం తగ్గిపోయి భవిష్యత్ తరాలకు తీరని నష్టాన్ని చేకూర్చినవారమవుతామని భూసార పరీక్ష కేంద్రం సంగారెడ్డి ఏడీఏ కరుణకర్ రెడ్డి రైతులకు సూచించారు. శనివారం పొలం బడి కార్యక్రమంలో భాగంగా రాంసింగ్‌కు చెందిన ఎకరం భూమిలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వరి నారుమడి పెంచేనాటి నుంచి వరి కోత దశకు వచ్చేంతవరకు సాగు విధానాలపై క్షేత్ర స్థాయిలో రైతులకు వివరించారు. శనివారం కల్హేర్ మండలం మార్డి గ్రామ పంచాయతీలోని కొత్తకుంట తండాలో ఆత్మ సౌజన్యంతో వరి సాగుపై అచరిస్తున్న పద్ధతులు తెలుసుకుని, నూతన సాగు విధానాలపై రైతులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. అధికంగా రసాయనిక ఎరువులు వినియోగించడంతో పెట్టుబడులు అధికం కావడంతో పాటు పంటకు సోకిన చీడపురుగులు, రోగాలను నివారించేందుకు పెట్టుబడి పెట్టాల్సిన దుస్థితి నెలకొంటుందన్నారు. ఒక ఎకరానికి మూడు యూరియా బస్తాలు వినియోగించాలన్నారు. పొటాష్ వాడకం పోవడంతో రోగనిరోధక శక్తి తగ్గుతుందన్నారు. ఒకే రకమైన పంటలను క్రమంగా పండించకుండా పంట మార్పిడి తప్పని సరిగా చేయాలన్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జనుము, జిలుగాను పెంచి పొలంలో దున్నాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలను పాటించాలని, మెలకువలతో పంటలను సాగుచేసి రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు.



రైతుల సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ కరుణకర్ రెడ్డి

కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ దిలీప్‌కుమార్, మండల అధ్యక్షుడు జమునబాయి, సర్పంచ్ చిత్కిబాయి, నారాయణఖేడ్ ఏడీఏ శ్రీనివాస్‌ప్రసాద్, కల్హేర్ ఏవో రాంప్రసాద్, ఏఈవోలు భాస్కర్, సతీష్, సంతోష, ఆత్మ బీటీఎం భవ్య, ఏటీఎం మాధవి, ఎంసీ సభ్యుడు హన్మంత్‌రావు, ఆత్మకమిటీ సభ్యులు మైపాల్‌రెడ్డి, రాజు, హన్మాండ్లు, గంగాగౌడ్, మాజీ ఎంపీపీ మల్లేషం, ఎస్టీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు రాంసింగ్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.


నారును సుడోమోనాస్‌లో శుభ్రం చేస్తున్న రైతులు


శిక్షణా తరగతుల్లో పాల్గొన్న రైతులు

రాజీవ్‌చౌక్ వరకు బస్సులు పొడిగింపు



ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నేతలు

నారాయణఖేడ్ టౌన్: నారాయణఖేడ్ ఆర్టీసీ బస్సులను పట్టణంలోని రాజీవ్‌చౌక్ వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు మంగల్‌పేట్ బస్టాండ్ నుంచి ఆర్టీసీ బస్సులో నారాయణఖేడ్ రాజీవ్‌చౌక్ వరకు వచ్చి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు రవిందర్‌నాయక్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బాసిత్‌లు మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఖేడ్ జంట గ్రామమైన మంగల్‌పేట్‌లోని బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులు నిలుపుతారని తెలిపారు. అదే విధంగా బస్టాండ్ నుంచి బస్సులు ఖేడ్ పట్టణంలోని రాజీవ్‌చౌక్ వరకు కూడా నడుపుతారన్నారు. కాగా ఆర్టీసీ బస్సులను రాజీవ్‌చౌక్ వద్ద ఎక్కువ సేపు నిలబడవన్నారు. మంగల్‌పేట్‌లోని బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులను నిలుపడం వల్ల ప్రయాణికులు, విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. బస్టాండ్‌లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రయాణికులు కూర్చునేందుకు కుర్చీలను సైతం ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. రాజీవ్‌చౌక్‌లోని రోడ్లపై ఆర్టీసీ బస్సులు నిలుపడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందుల తోపాటు, ప్రయాణికులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిభా పరీక్షకు 'పది' విద్యార్థులకు ఆహ్వానం

నారాయణఖేడ్ టౌన్: నారాయణఖేడ్ పట్టణంలోని సాహితీ జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించే ప్రతిభా పరీక్షకు 10వ తరగతి విద్యార్థులకు హాజరై తమ ప్రతిభ చూపాలని సాహితి కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటల నుంచి 12.30 గంటల వరకు నిర్వహించే ఈ పరీక్షకు పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని ఆయన కోరారు. అయితే ప్రతిభా పరీక్షలో విద్యార్థులు కనబరిచిన వారి ప్రతిభను మొదటి బహుమతిగా రూ.5వేల నగదు, రెండో బహుమతిగా రూ.3వేల నగదు అందజేస్తున్నామని, ఈ మేరకు విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కృష్ణాపూర్ హన్‌మాన్ మందిరంలో 'అన్నదానం'

కల్హేర్: కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామంలోని హనుమాన్ మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 24 వారాలుగా ప్రతీ శనివారం గ్రామానికి చెందిన కుటుంబం అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఆనవాయితీ. ఈ శనివారం రోజున గ్రామానికి చెందిన సంగారెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మందిరం పక్కన భజన చేసేందుకు ఉన్న పెంకుటిండ్లు సత్రం శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని కూలదోసి గ్రామస్తులందరం కలిసి నూతనంగా భవనం నిర్మిస్తున్నామన్నారు.

గ్రామాల అభివృద్ధి కోసమే రూర్బన్ మిషన్

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేసే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ కార్యక్రమాన్ని చేపట్టి ర్యాకల్ కేంద్రంగా నారాయణఖేడ్ మండల అభివృద్ధికి భారీగా నిధులు వెచ్చిస్తుందని నారాయణఖేడ్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సాయిరాం అన్నారు. శనివారం ఆయన ర్యాకల్ గ్రామానికి సందర్శించి రూర్బన్ మిషన్ ద్వారా తీసుకుంటున్న చర్యలను స్థానిక సర్పంచ్ అంజయ్యను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఈ కార్యక్రమం ద్వారా రూ.13 కోట్లు మంజూరైనప్పటికీ ఇందుకు సంబంధించిన పనులు మాత్రం వేగవంతంగా కొనసాగడం లేదన్నారు. రూర్బన్ మిషన్ పనులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కేంద్రప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట బీజేపీ, బీజేవైఎం బాధ్యులు సంజీవ్‌రెడ్డి, రామకృష్ణ, మహేందర్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

యువతిని బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

సిర్గాపూర్: యువతిని బెదిరించి భయాందోళనకు గురిచేస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని సిర్గాపూర్ ఎస్ఐ మహేశ్ శనివారం తెలిపారు. వివరాలీ విధంగా ఉన్నాయి మండలంలోని వంగ్దాల్ రూప్లా తండాకు చెందిన ఓ యువతి పక్క గ్రామమైన ఉజలంపాడ్ తండాకు చెందిన మారుతి అనే యువకుడు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే ఇటీవల వారిద్దరి మధ్య మనస్పర్థలు చోటు చేసుకోవడంతో యువతి వివాహానికి నిరాకరించింది. దీంతో కోపోద్రిక్తులైన మారుతి ఆయన స్నేహితులు భక్షిరాం, మాణిక్, భీంరావులు బెదిరిస్తూ, భయాందోళనకు గురి చేస్తున్నారని ఆయనతో పెళ్లి చేసుకోవడం తనకు ఇష్టంలేదని యువతి ఫిర్యాదులో పేర్కొందని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు ఆ నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పిచ్చికుక్కల దాడిలో 10 మందికి గాయాలు

కల్హేర్: పిచ్చికుక్కలు దాడి చేయడంతో 10 మందికి గాయాలైనట్లు కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామస్తులు శనివారం తెలిపారు. రోడ్డు వెంబడి నడుచుకుంటూ వెళ్తుంటే పిచ్చి కుక్కలు వెంబడిపడి కరుస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా కుక్క కరిచిన వ్యక్తులు అయుర్వేదం మందును ఇతర గ్రామాలకు వెళ్లి తీసుకున్నారన్నారు. కుక్కలు దాడులను అరికట్టకపోతే మరింత మంది ఈ ప్రమాదాల బారినపడే అవకాశం ఉందని స్థానికులు భయం వ్యక్తం చేశారు. గ్రామంలో పిచ్చికుక్కలు లేకుండా గ్రామసర్పంచ్ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ విషయమై గ్రామ సర్పంచ్ దాడే వనజపండరిని సంప్రదించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుని పిచ్చికుక్కలను తొలగించేందుకు కృషి చేస్తానన్నారు.

కంగ్టిలో గ్రామసభ


గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

కంగ్టి: మండలకేంద్రమైన కంగ్టి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ జాదవ్ విఠల్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిపై గ్రామసభలో చర్చించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు అన్ని చర్యలు తీసుకుందన్నారు. ఆరుబయట మలవిసర్జన చేస్తే అనారోగ్యాలు సంభవిస్తాయన్నారు. ప్రతి కుటుంబం వారు మరుగుదొడ్లు నిర్మించుకున్నప్పుడే గ్రామం స్వచ్ఛగ్రామంగా మారుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధుకర్ గ్రామస్తులున్నారు.

ప్రజారోగ్య వివరాలు...

ట్యాబ్‌లో నమోదు

సిర్గాపూర్: మండలపరిధిలోని పోట్‌పల్లిలో ప్రజారోగ్యంపై వైద్య సిబ్బంది శనివారం ఆన్‌లైన్‌లో నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. వారు ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల్లోని ఆరోగ్య వివరాలు, ఆధార్, ఫొటోల సేకరణ తదితర వివరాలను ట్యాబ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే ఈ గ్రామంలో మొత్తం 200 మంది పూర్తి వివరాలను నమోదు చేసుకున్నట్లు వైద్య సిబ్బంది శ్రీదేవి తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త కవిత, ఆశా వర్కర్ తేజమ్మ తదితరులున్నారు.







'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ వి.లక్ష్మారెడ్డి

అభివృద్ధే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

అన్ని ప్రాంతాల వారిని కడుపులో పెట్టుకుంటున్నాం : మంత్రి తన్నీరు హరీశ్‌రావు

సంగారెడ్డి, నమస్తేతెలంగాణ ప్రధానప్రతినిధి : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇబ్బందులు వస్తాయని, ప్రధానంగా హైదరాబాద్ మహానగరంలో ఉంటున్న ఇతర ప్రాంతాల వారు ఆలోచించుకోవాలని నాడు గ్లోబల్ ప్రచారం చేసిన వారు ఇప్పుడు ఏం మాట్లాడుతారు..? అధికారంలో ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వమే ఉన్నది. ఈ మూడున్నరేండ్ల కాలంలో ఇతర ప్రాంతాలకు చెందిన ఏ ఒక్కరికైనా ఇబ్బంది కలిగిందా..? అన్ని ప్రాంతాల వారిని టీఆర్ఎస్ ప్రభుత్వం కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నదనడానికి ఇంతకన్న ఏం నిదర్శనం కావాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం మంత్రి హరీశ్‌రావు జీహెచ్ఎంసీ పరిధిలోని సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం ఎల్ఐజీ భారతీనగర్ డివిజన్‌లో రూ.10.23కోట్లకు చెందిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరులో అన్ని రాష్ట్రాలు, ఇతర దేశాల వారు కూడా నివాసముంటున్నారు. అన్ని ప్రాంతాల వారు తెలంగాణ ప్రభుత్వానికి సమానమే. ఇక్కడ నివసిస్తున్న అందరూ తెలంగాణ బిడ్డలేనని మంత్రి పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల వారు ఎవరి పనివారు పనిచేసుకుంటూ ప్రశాంత జీవనం సాగిస్తున్నారని, తెలంగాణ రాక ముందు గ్లోబెల్ ప్రచారం చేసిన వారు ఇక్కడికి వస్తే పరిస్థితి అర్థమవుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది. రానున్న ఆరు నెలల్లో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ నల్లా ద్వారా గోదావరి నీళ్లు అందిస్తామన్నారు. మిషన్‌కాకతీయ ద్వారా రాష్ట్రంలో 46 వేల చెరువులను మరమ్మతు చేపడుతున్నామన్నారు. ఇతర దేశాల్లో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవం పొందుతున్న మహిళలకు రూ.12 వేలతో పాటు కేసీఆర్ కిట్టు అందిస్తున్నామని పునరుద్ఘాటించారు. ప్రైవేటు దవాఖానల్లో డబ్బుల ఖర్చుతో పాటు ఆపరేషన్లు చేస్తుండగా ప్రభుత్వ దవాఖానలు ఎదురు డబ్బులు ఇవ్వడం దేశంలో మరెక్కడా లేదన్నారు. పేద మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం కోసం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 540 రెసిడెన్సియల్ హాస్టళ్లను ఏర్పాటు చేసిందని మంత్రి చెప్పారు. రైతు సంక్షేమాన్ని



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

దృష్టిలో పెట్టుకుని 24 గంటల పాటు సాగుకు విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం కూడా మన తెలంగాణానేనని స్పష్టం చేశారు. రైతులకు పెట్టుబడి కోసం ప్రతి సంవత్సరం ఎకరాకు రూ.8వేలు అందించనున్నామని ఇంతలా పేదలు, రైతుల సంక్షేమానికి పనిచేసిన ప్రభుత్వం ఏదైనా ఉన్నదా..? అని మంత్రి ప్రశ్నించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని, ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, కొండా విశ్వేశర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మహిపాల్‌రెడ్డి, అరికేపూడి గాంధీ, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు సింధూఆదర్శరెడ్డి, అంజయ్యయాదవ్, నాగేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భారతీనగర్ అభివృద్ధి పూచీ నాది : మంత్రి హరీశ్‌రావు

రామచంద్రాపురం : భారతీనగర్ డివిజన్‌ను అభివృద్ధి చేసే పూచీ నాది అని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హామీ ఇచ్చారు. శనివారం డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఎల్ఐజీలో బహిరంగ సభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డిలు పలు సమస్యలను మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువచ్చారు. ఆర్సీపురం, భారతీనగర్ డివిజన్లకు సంబంధించిన సమస్యలపై మంత్రి హరీశ్‌రావు స్పందించారు. ఆర్సీపురం డివిజన్‌లోని రాయసముద్రం చెరువును సిద్దిపేటలోని కొమటి చెరువు మాదిరిగా అభివృద్ధి చేస్తామన్నారు. భెల్ గేట్ నుంచి 65 జాతీయ రహదారి వరకు డబుల్‌లేన్ రోడ్డుగా అభివృద్ధి పరుస్తామని చెప్పారు. ఎన్నో ఏండ్లుగా బీడీఎల్, మ్యాక్ సొసైటీ, విద్యుత్‌నగర్ కాలనీల ఫైనల్ లే ఔట్లపై పదిహేను రోజుల్లోనే సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆర్సీపురం, భారతీనగర్ డివిజన్‌ల పరిధిలోని శ్మశనవాటికను వైకుంఠధామంగా అభివృద్ధిచేస్తామన్నారు. ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాలో పట్టాలు లేని వారికి పట్టాలు ఇప్పిస్తామని అన్నారు. మిషన్ భగీరథ కింద ఆర్సీపురం, భారతీనగర్ డివిజన్‌లకు రూ.76కోట్లు, తెల్లాపూర్‌కు రూ.40కోట్లు, బొల్లారానికి రూ.40కోట్లు కేటాయించామన్నారు. అన్నిరంగాల్లో భారతీనగర్‌ను అభివృద్ధిపరుస్తామని ఆయన వెల్లడించారు.







అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

మంత్రి హరీశ్‌రావు సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిక, మంత్రికి జ్ఞాపికను అందిస్తూ..

మహీంద్రా కార్మికుల సంక్షేమానికి టీఎంయూ కృషి

జహీరాబాద్, నమస్తే తెలంగాణ : మహీంద్రా కార్మికుల సంక్షేమం కోసం టీఎంయూ కృషి చేస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి టీ.హరీశ్‌రావు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని మహీంద్రా కార్మికుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు.

కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కలిపించేందుకు టీఎంయూ కృషి చేస్తుందన్నారు. నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. సమవేశంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎంఅండ్ఎం టీఎంయూ అధ్యక్షుడు మదన్‌మోహన్‌రావుతో పాటు టీఎంయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



కార్మికుడి కుటుంబానికి చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

గొల్ల కురుమల ఆనందం కోసమే..

గొల్ల కురుమల ఆనందం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. నైపుణ్యం, అనుభవం గల గొల్ల కురుమలకు గొర్రెలను పంపిణీ చేయడం ద్వారా వారికి ఆర్థిక స్వావలంబనతో పాటు రాష్ట్రంలో మాంసం ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని పశుసంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వి.లక్ష్మారెడ్డి తెలిపారు. ప్రతి రోజు 650 లారీలు, 5వేల జీవాలు ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రానికి వస్తున్నాయని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు అధిక శాతం మాంసాహారం తీసుకోవడం ద్వారా రాష్ట్ర ఆదాయం ఇతర రాష్ట్రాలకు వెలుతున్నందున రాష్ట్రంలో మాంసం అభివృద్ధి అవశ్యమన్నారు. గొర్రెలను పంపిణీ చేయడంలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని, ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరిగినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ జిల్లాలో అక్రమార్కులపై చేపట్టిన చర్యలను ఆయన వివరించారు. శనివారం సంగారెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన డాక్టర్ వి.లక్ష్మారెడ్డి జిల్లాలోని పశు సంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి గొర్రెల పంపిణీపై చర్చించారు. క్షేత్రస్థాయిలో గొర్రెల పంపిణీ, ఇబ్బందులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ వి.లక్ష్మారెడ్డితో 'నమస్తే తెలంగాణ' నిర్వహించిన ఇంటర్వ్యూ వివరాలు ఇలా ఉన్నాయి..

- సంగారెడ్డి చౌరస్తా

న.తె : గొర్రెల పంపిణీ పథకం లక్ష్యం ఏమిటి ?

డైరెక్టర్ : గొల్ల కురుమలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు వారి కళ్లలో ఆనందం చూసేందుకు లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. అంతేకాకుండా పక్క రాష్ట్రాలపై ఆధారపడకుండా రాష్ట్రంలోనే మాంసం అభివృద్ధికి గొర్రెల పంపిణీ ఓ బృహత్ కార్యక్రమంగా చెప్పవచ్చు.

న.తె : జిల్లాలో గొర్రెల పంపిణీ లక్ష్యం ఎంత? ఇప్పటివరకు ఎంత పూర్తయింది?

డైరెక్టర్ : సంగారెడ్డి జిల్లాలో మొత్తం 15లక్షల గొర్రెల యూనిట్లను పంపిణీ చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటికే 9,674 యూనిట్లను పంపిణీ చేశాం. ఫిబ్రవరి నాటికి వందశాతం గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తాం. రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా నాల్గోస్థానంలో ఉన్నది. గొర్రెల పంపిణీ కార్యక్రమం జిల్లాలో సజావుగా కొనసాగుతున్నది.

న.తె : ఇప్పటి వరకు ఇచ్చిన గొర్రెలతో ఎన్ని పిల్లలు పుట్టాయి?

డైరెక్టర్ : గొర్రెల పంపిణీ ద్వారా ఇచ్చిన గొర్రెలకు ఇప్పటికే వేలాది పిల్లలు పుట్టాయి. ఇప్పటి వరకు జిల్లాలో 2లక్షల 10వేల గొర్రెలను పంపిణీ చేయగా వాటికి 40వేల పిల్లలు పుట్టా యి. దాదాపు రూ.15 కోట్ల లాభం ఇప్పటికే వచ్చింది

న.తె : గొర్రెలను పెంచేందుకు ఎలాంటి అవకాశాలు కల్పిస్తున్నారు?

డైరెక్టర్ : గొర్రెలను ఇవ్వడంతో పాటు ప్రభుత్వం వాటికి అవసరమైన ఆహారాన్ని కూడా పెంపొందిస్తున్నది. ఇప్పటికే జిల్లాకు 9 మెట్రిక్ టన్నుల పశుగ్రాసాన్ని ఇవ్వడం జరిగింది. అదే విధంగా 50 టన్నుల పశుగ్రాసం విత్తనాలను కూడా అందించాం. పశుగ్రాసానికి ఎలాంటి కొరత లేదు.

న.తె : గొర్రెలకు వైద్య సేవలు ఎలా అందిస్తున్నారు?

డైరెక్టర్ : గొర్రెలకు ఎలాంటి రోగాలు వచ్చినా అక్కడే వైద్యం అందించేందుకు నియోజకవర్గానికి ఒక అంబులెన్స్ కూడా అందుబాటులో ఉంచడం జరిగింది. అవసరమైన మందులన్ని అందుబాటులో ఉంచడం జరిగింది. గొర్రె కాపరులకు ఇబ్బందులు లేకుండా వైద్యులే గొర్రెల వద్దకు వచ్చి వైద్యం చేస్తారు.

న.తె : గొర్రెలు అమ్ముకుంటున్నారనే వార్తలు వినిపిసున్నాయి నిజమేనా? అయితే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డైరెక్టర్ : అక్కడక్కడ గొర్రెల యూనిట్లను అమ్ముకుంటున్నారని తెలిసింది. అయితే ఇది ప్రభుత్వ ఆశయానికి విరుద్ధమైన చర్య. గొర్రెలను అమ్ముకుంటున్నారని తెలిసినప్పుడు వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ముఖ్య ంగా గొర్రెలను అమ్మకోకుండా ఆయా సంఘాలకు బాధ్యతలను అప్పగించడం జరుగుతుంది.

న.తె : గొర్రెల రీసైక్లింగ్ ఎక్కడైనా జరుగుతున్నదా?

డైరెక్టర్ : రాష్ట్రంలోని ఐదారు జిల్లాలల్లో రీసైక్లింగ్ జరుగుతున్నట్లు తెలియగానే పోలీసు, రెవెన్యూ సిబ్బంది సహకారంతో 2వేల జీవాలను సీజ్ చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం జరిగింది. రీసైక్లింగ్‌కు అవకాశం లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నాం.


న.తె : ఇప్పటి వరకు జిల్లాలో, రాష్ట్రంలో ఎన్ని కేసులు నమోదయ్యాయి?

డైరెక్టర్ : గొర్రెల పంపిణీ కార్యక్రమంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై విచారించి చర్యలు తీసుకున్నాం. జిల్లాలోని పుల్కల్, అందోల్, మనూర్ మండలాల్లో మొత్తం 15 కేసులు నమోదయ్యాయి. అటు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 115 మంది మధ్య దళారులపై కేసులు నమోదు చేశాం. నలుగురు వైద్యాధికారులను సస్పెండ్ చేశాం. 15 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది.

న.తె : గొర్రెల పంపిణీపై మీ సందేశం ఏమిటి?

డైరెక్టర్ : ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. అనుభవం, నైపుణ్యం గల గొర్రెల పెంపకందారుల సేవలు శ్లాగనీయం. వారి సేవవలను వినియోగించుకుని రాష్ట్రంలో మాంసాభివృద్ధికి కృషి చేయడం జరుగుతున్నది. ఎక్కడ ఎలాంటి అక్రమాలు జరిగినా సహించేది లేదు. వైద్యులపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఇప్పటికే మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా గొర్రెల రీసైక్లింగ్ కానీ, వాటిని అమ్ముకోవడం కానీ చేయరాదు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ గొర్రెలను తమ కుటుంబ అభివృద్ధి కోసం తద్వారా రాష్ట్రాభివృద్ధికి దోహదంకావాలి.





మైదానం.. మరిచిన.. నవతరం..

అరచేతిలో ఆటలు...

- హల్‌చల్ చేస్తున్న మొబైల్ గేమ్స్
- చిన్నారులను ఆకట్టుకుంటున్న ఆండ్రాయిడ్ ఆటలు
- ప్రమాదకరమంటున్న విశ్లేషకులు

సండే స్పెషల్
SUNDAY SPECIAL

మునిపల్లి : అంకుల్.... అక్క.... అన్నయ్య..... మీ ఫోన్‌లో గేమ్స్ ఉన్నాయా... ఒక్కసారి ఇవ్వరా ఆడుకుంటా... అని చిన్నారులు అడుగుతున్న కాలమిది.... పసిపాప నుంచి పండు ముసలి వరకు ఆన్‌లైన్ గేమ్స్‌తో ఎంజాయ్ చేస్తున్నారు. ఆండ్రాయిడ్ గేమ్స్‌కు రోజురోజుకి ఆదరణ పెరుగుతున్నది. మొబైల్ ఫోన్ చేతిలో ఉంటే చాలు గంటలు నిముషాల్లా గడిచిపోతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం వృద్ధి చెందిన క్రమంలో బడిపిల్లలు సైతం మైదానాన్ని మరిచిపోతున్నారు. టైమ్ దొరికితే చాలు మొబైల్ ఫోన్ పట్టుకుని గంటల తరబడి కూర్చుంటున్నారు. ఆండ్రాయిడ్ గేమ్స్ వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, చిన్న స్క్రీన్‌ను గంటల తరబడి చూడడం వల్ల కంటి చూపు దెబ్బతినే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు. అప్పుడప్పుడే అడుగులు వేస్తున్న చిన్నారి నుంచి మొదలు అరవై ఏండ్ల వృద్ధుల వరకు సెల్ ఫోన్ గేమ్స్ అంటే ఆసక్తి కనబరుస్తున్నారు. ఒక్కసారి గేమ్ మొదలు పెడితే పూర్తి చేసే వరకు వారికి వేరే ఆలోచన ఉండదు. ఈ ఆటలకు మైదానాలతో అవసరం లేదు. అరచేతిలో అన్ని ఆటలు ఆడుకోవచ్చు. ఒకప్పుడు సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడాలంటే నానా తంటాలు పడాల్సి వచ్చేది. కొన్ని ప్రత్యేకమైన ఫోన్లలో మాత్రమే ఉండేవి. సాంకేతిక విప్లవం పరుగులిడుతున్న నేటి రోజుల్లో ప్రతి సెల్‌ఫోన్‌లోనూ గేమ్స్ ఉంటున్నాయి. అంతేకాకుండా ఎక్కువ ఫీచర్లతో తక్కువ ధరకే చాలా కంపెనీలు సెల్‌ఫోన్లను మార్కెట్లోకి విడుదల చేస్తున్నాయి. దీంతో పల్లె నుంచి మొదలుకుని పట్టణాల్లో ఉంటున్న ప్రతి ఒక్కరి దగ్గర ఆండ్రాయిడ్ ఫోన్‌లే దర్శనమిస్తున్నాయి.

ఆండ్రాయిడ్ ఆటలు....

ఇప్పుడు వస్తున్న ఆండ్రాయిడ్ వర్షన్ ఫోన్లలో వర్షన్ ప్లేస్టోర్ సహాయంతో నెట్ ఉంటే చాలు వీలైనన్ని గేమ్స్ ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం ఉంది. చిన్నపిల్లలు చదువుకోవాలన్న ప్లేస్టోర్‌లతో ఉండే ఆటలపైనే వారికి ఎక్కువ అవగాహన ఉంటోంది. పిల్లలు అధికంగా ఇష్టపడే ఆటల్లో యాంగ్రీ బడ్స్, క్యాండీ క్రష్, వీళ్లకు సెల్ ఫోన్ దొరికిందంటే చాలు బ్యాటరీ అయిపోవాల్సిందే. ఇంకా చిన్న, పెద్ద తేడా లేకుండా ఆడే ఆటలు లెక్కకు మించి ఉన్నాయి.



టెంపుల్‌రన్, బోటింగ్, ట్రాఫికర్ రేసర్, బబుల్ షూట్, వైజ్‌ఫ్రూట్స్, కార్‌రేస్ లాంటి ఆటలపై ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ ఆండ్రాయిడ్ ఫోన్‌లలో ఆడే గేములపై దృష్టి కేంద్రీకరించడంతో తామే స్వయంగా ఈ ఆటలు ఆడుతున్నామనే అనుభూతి కలుగుతుంది. ఇక మన ఆటలను బట్టి పాయింట్స్ పెరుగడం అందులో చూపించే ర్యాంకులతో మనకు మరింత ఉత్సాహం పెరుగుతుంది. ఫలితంగా సెల్‌ఫోన్‌వైపు మొగ్గుచూపుతున్నవారి సంఖ్య రోజురోజుకూ అధికమవుతున్నది. ఏ మాత్రం ఖాళీ సమయం దొరికినా సెల్‌ఫోన్ తీసీ ఆటలు ఆడేస్తుంటారు. ప్రస్తుతం వీటి ఆధిపత్యం మనపై ఎంత ఉందంటే ఎవరైనా కావాల్సిన వారు మనల్ని పలుకరించినా పట్టించుకోనంతగా ఉంటుంది.


టైంపాస్‌గా మొదలై..

సెల్‌ఫోన్‌లో ఆటలు టైంపాస్‌గా మొదలై వ్యసనంగా మారుతున్నది. ఒక్కసారి ఈ ఆటల్లోకి వెళ్లామంటే చాలు తాము చేయాలనుకున్న పనిపై ధ్యాసే ఉండదు. కార్యాలయాలు బస్సులు, బస్ స్టాండ్‌లు, వ్యాపార సముదాయాలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు ఇలా స్థలం ఏదైనా బోర్‌కొడితే చాలు సెల్‌ఫోన్‌లో గేమ్ ప్రారంభించడమే పని. ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగులైనా సరే కాస్త తీరిక దొరికితే చాలు ఈ గేమ్‌లకు పరిమితమవుతున్నారు. ఈ గేమ్‌లకు దాసోహం కావడంతో వారికి తెలియకుండానే భవిష్యత్‌ను నిర్లక్ష్యం చేస్తున్నారు. ముఖ్యంగా నేటి తరం యువత, విద్యార్థులు అధికంగా ఆండ్రాయిడ్ ఫోన్‌లను ఉపయోగిస్తున్నారు. విద్యార్థుల చేతిలో సెల్‌ఫోన్ ఉందంటే చాలు తరగతి గది, ప్రయాణంలో, రూమ్‌లో ఇలా ఎక్కడ పడితే అక్కడ గేమ్స్‌కి అతుక్కుపోయి మరి తమ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు.

ప్లేగ్రౌండ్‌ను మరిచి..

ప్రస్తుతం మన చుట్టూ ఉన్న సమాజాన్ని వదిలి కాస్త పది సంవత్సరాల వెనక్కి వెళ్తే యువత, విద్యార్థులు పొద్దస్తమానం మైదానంలో ఏవో ఆటలు ఆడుతూ కనిపించేవారు. కానీ ఇప్పుడు మనం చూస్తున్న కాలాన్ని పరిశీలిస్తే అరచేతిలో సెల్‌ఫోన్‌తో ఆటలు ఆడేస్తున్నారు. ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు, తమ దేహదారుఢ్యాన్ని మరింతగా మెరుగుపర్చుకునేందుకు గతంలో పలురకాల ఆటలు ఆడేవారు. కానీ ఇప్పుడు కాలక్షేపం, తాత్కాలిక ఆనందం కోసం సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడుతూ తమ విలువైన కాలాన్ని, ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. మనిషి మనుగడను శాసించినంత వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వాగతించవచ్చు. కానీ వీటి దుష్పరిణామాలు పరిధులు దాటి కొత్త పుంతలు తొక్కితే పాతకాలం ఆటలు ఒక జ్ఞాపకంలాగా మిగిలిపోవడంతో పాటు ఆటలు కనుమరుగవుతాయి.





ప్రపంచం అరచేతిలో ఉంటుంది..



ఆండ్రాయిడ్ ఫోన్లతో ప్రపంచం మన చేతిలో ఉంటుంది. అన్ని రకాల దినపత్రికలతో పాటు అప్‌డెట్స్ తెలుసుకునే సదుపాయం ఉంటుంది. వ్యాపార లావాదేవీలు ఎక్కువగా సెల్‌ఫోన్ సహాయంతోనే చేస్తుంటారు. హోల్‌సెల్ వస్తువుల ఆర్డర్ సైతం ఇందులోనే ఇస్తుంటారు. ఆండ్రాయిడ్ ఫోన్ వ్యాపార లావాదేవీల్లో ఎంతో ఉపకరిస్తోంది.

– శ్రీశైలం స్వామి కంకోల్

ఆండ్రాయిడ్ ఆటలు మనిషికి ప్రమాదమే.



శారీరక శ్రమతో కూడుకున్న ఆటలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. గ్రౌండ్‌లో ఆడే ఆటలతో విద్యార్థుల్లో మానసికంగా, శారీరకంగా ఎదుగుదల ఉంటుంది. కానీ సెల్‌ఫోన్‌లో ఆడే గేమ్స్‌తో ఒకేచోట గంటల తరబడి కూర్చోవడంతో ఆరోగ్యపరంగా అనర్థాలు తలెత్తుతాయి. గ్రౌండ్‌లో ఆడే ఒక్కో ఆటతో ఒక్కో ప్రయోజనం ఉంటే సెల్‌ఫోన్‌లో ఆడే ఆటలతో కంటి జబ్బులు అధికంగా వచ్చే ప్రమాదం ఉంది.

– నాగేశ్ చీలపల్లి

ఆండ్రాయిడ్ ఫోన్లకు దూరంగా ఉంచాలి..



ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న చిన్నారులకు ఆండ్రాయిడ్ ఫోన్లకు దూరంగా ఉంచాలి. చిన్నప్పుడే ఫోన్లు వినయోగిస్తే కంటిచూపు దెబ్బతింటుంది. చిన్నారులకు ఫోన్ అలవాటు పడితే ఇంక అంతే సంగతులు. ఆండ్రాయిడ్ ఫోన్లు నినియోగానికి ఎంత పనిచేస్తున్నదో ఆరోగ్యం పాడుచేసేందుకు అంతే సహాయం చేస్తోంది. తల్లిదండ్రులు చిన్నారులను సేల్‌ఫోన్లకు ఎంత దూరం ఉంచితే అంత మంచిది.

–సురేశ్ తాటిపల్లి

సీఎం కేసీఆర్ పాలనలోనే మత్స్యకారులకు ఉపాధి

ఆత్మకమిటీ చైర్మన్ గడీల కుమార్‌గౌడ్

గుమ్మడిదల : స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఆత్మకమిటీ చైర్మన్ గడీల కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొత్తపల్లి, నల్లవల్లి గ్రామాల్లో మత్స్యకారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో నూతనంగా మత్స్యకారుల కమిటీ ఏర్పాటు చేశారు. మత్స్యకారుల సంఘంలో నూతన సభ్యత్వాన్ని నిర్వహించారు. ఈ సదర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గంగ పుత్రుల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడమే కాకుండా వలలు, చేపలను విక్రయించడానికి వాహనాలు సబ్సిడీపై అందిస్తున్నారన్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కృషితో నియోజకవర్గంలోని అన్ని చెరువు, కుంటల్లో చేప పిల్లల విత్తనాలను పంపిణీ చేశామన్నారు.


నల్లవల్లిలో మత్స్యకారుల సమావేశంలో మాట్లాడుతున్న ఆత్మకమిటీ చైర్మన్ గడీల కుమార్‌గౌడ్


నూతనంగా సభ్యత్వం తీసుకున్న మత్స్యకారులతో ఆత్మకమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్, సర్పంచులు

సర్కారు అందించే పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గంగపుత్రులు సంఘంలో చేరాలన్నారు. వీరితో పాటు ఉద్యానవనశాఖ అధికారిణి శైలజ, సర్పంచ్‌లు మంగమ్మరామప్ప, రాధికరవి, ఎంపీటీసీ మంజుల, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు ప్రభాకర్‌రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు మధు, సత్యానారాయణ, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌ముదిరాజ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

జిన్నారం : విద్యా రంగంతో పాటు క్రీడా రంగంలో విద్యార్థులు రాణించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తనయుడు గూడెం విక్రమ్‌రెడ్డి అన్నారు. శనివారం జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తాగునీటి టిన్నులతో పాటు విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమన్నారు. క్రీడలు మేదస్సును పెంచుతాయన్నారు. అధ్యాపకులు చెప్పిన తరగతులు శ్రద్ధగా విని మంచి మార్కులతో ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించాలన్నారు. అలాగే క్రీడల్లో మంచి ప్రతిభ చూపి జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను, క్రీడా సామగ్రిని అందించడంపై ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా యువత అధ్యక్షుడు వెంకటేశంగౌడ్, జిల్లా టీఆర్ఎస్‌వీ కో-ఆర్డినేటర్ కృష్ణకాంత్, చెన్నారెడ్డి, మండల టీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, ఉపసర్పంచ్ సంజీవ, ఆదర్శ్, నిఖిల్, భరత్, భాస్కర్, శ్రీకాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.


కళాశాల విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేస్తున్న విక్రమ్‌రెడ్డి

పాఠశాలకు ఎస్‌అండ్‌పీ గ్లోబల్ సంస్థ చేయూత

జిన్నారం : మండలంలోని బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎస్‌అండ్‌పీ గ్లోబల్ ఎం.ఐ సంస్థ చేయూతనిచ్చింది. రూ. 2.40లక్షల రూపాయలతో పాఠశాలలో మరుగుదొడ్ల పునరుద్ధరణ, తాగునీటి సదుపాయాలు కల్పించడంతో పాటు వివిధ రకాల ఆట వస్తువులను శనివారం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడా పరికరాలను విద్యార్థులకు సంస్థ ప్రతినిధులు అందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాణిక్‌రెడ్డి, సరితలు మాట్లాడుతూ పాఠశాలకు, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు, సౌకర్యాలను ఎస్‌అండ్‌పీ గ్లోబల్ ఎం.ఐ సంస్థ కల్పించడం అభినందనీయమన్నారు. సంస్థ కల్పించిన సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎన్‌జీవో సరళ్ ప్రతినిధి జమీల్‌ఖాన్ 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేణుపాల్‌రెడ్డి, సంస్థ ప్రాజెక్ట్ లీడర్స్ శివ, హరి, అల్లాద్దీన్, హరీశ్, నాగేశ్వర్‌రావు, మోహన్, కృష్ణ, శ్రీనివాస్‌రావు, శిల్ప, నాగలక్ష్మి, స్థానికులు యువకులు పాల్గొన్నారు.


విద్యార్థులకు క్రీడా పరికరాలను అందజేస్తున్న ఎస్‌అండ్‌పీ గ్లోబల్ ఎం.ఐ సంస్థ ప్రతినిధులు

గ్రామాభివృద్ధికి పాటు పడుతాం

సర్పంచ్ గటాటి ఉమారాణిభద్రప్ప

